
22-05-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 234 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి



# తెలంగాణలో వాన

- తెలంగాణలో రానున్న 4 రోజుల్లో వానలు కురిసే అవకాశం
- అధికారులను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఉపరితల ఆవర్తనం, అల్పపీడనద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లోని పలుచోట్ల బుధవారం మధ్యాహ్నం వర్షం మొదలైంది. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, బేగంపేట, అల్వాల్, తిరుమలగిరిలో వర్షం కురుస్తోంది. భారీ వర్ష సూచనతో తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



2 లో

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## నంబాల కేశవరావు సహా 28 మంది మావోయిస్టులు మృతి



✍ **జయభేరి, రాయ్ పూర్, మే 21:**

ఛత్తీస్‌గఢ్ మరోసారి కాల్పులమోతతో దద్దరిల్లింది. నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడలలో నక్సలైట్లకు.. డిఆర్జి జవాన్ల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా DRG జవాన్లు ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. తాజాగా బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్‌జీ బలగాలు కలిసి కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో నారాయణపూర్ జిల్లా మాధ్‌లో భద్రతా బలగాలపై మావోయిస్టులు జరిపారు. వెంటనే స్పందించిన డీఆర్జీ జవాన్లు ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.మృతులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(66) ఉన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై రెండు దశబ్దాల కిందట అలిపిరిలో జరిగిన బాంబుదాడిలో ప్రధాన సూత్రధారిగా నంబాల ఉన్నారు. ఆయన మీద రూ. 1.5 కోట్ల భారీ రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టినా పలుమార్లు చాకచక్యంగా తప్పించుకున్న నంబాల తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. ఐఈడీల వినియోగంలోనూ ఆయన ఎక్స్‌పర్ట్. కాగా, ఇటీవల జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో అలిపిరి దాడుల సూత్రధారి, మావోయిస్టు

...మిగతాది 2 లో



# పాలనా చేతగాక.. విమర్శలు


✍ **జయభేరి, నల్గొండ, మే 21:**

కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తమ అవినీతి కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. 17 నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమీషన్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం కమిషన్‌తో కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తమ అవినీతి కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. 17 నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమీషన్ల

...మిగతాది 2 లో

# నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి


- ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి మల్హోత్రా చాటింగ్



2 లో

✍ **జయభేరి, హైదరాబాద్ , మే 21:**


గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్ తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూజ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న



...మిగతాది 2 లో

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

- యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీదే
- విశాఖ వేదికగా జూన్ 21న ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షల మందితో కార్యక్రమం
- రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజులపాటు యోగాంధ్ర -2025 నిర్వహణ
- రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



...మిగతాది 2 లో

## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు

# రేవంత్ ఆలోచనలు

- మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు

✍ **జయభేరి, హైదరాబాద్, మే 21:**

తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ - మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు. తలసరి ఆదాయం ₹1.25 లక్షల నుంచి ₹3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో వాన

ఉపరితల ఆవర్తనం, అల్పపీడనద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. మే 22, 23, 24 తేదీల్లోనూ తెలంగాణకు వర్ష సూచన ఉంది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. మూడు రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలున్నాయి. దాంతో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 35 డిగ్రీలు తక్కువగా నమోదుకానున్నాయి. గంటకు 3040 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. తెలంగాణలో ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది. ఈక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ సూచనల మేరకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ రోడ్లపై నీళ్లు నిల్వకుండా చర్యలు చేపట్టాలని.. ట్రాఫిక్, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే, మార్కెట్లలో ధాన్యం తడవకుండా తగిన చర్యలు చేపట్టాలని.. కాంటాలు వేసిన ధాన్యాన్నివెంటనే మిల్లులకు తరలించాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆదిలాబాద్ జిల్లాలో మాత్రమే గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటింది. మిగతా చోట్ల ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతున్నాయి. ఆదిలాబాద్ 41.3 డిగ్రీలు, భద్రాచలం 36 డిగ్రీలు, దుండిగల్ 33.6 డిగ్రీలు, హన్మకొండ 36.5 డిగ్రీలు, హైదరాబాద్ 35.7 డిగ్రీలు, ఖమ్మం 37.4 డిగ్రీలు, మహబూబ్ నగర్ 35 డిగ్రీలు, మెదక్ 34.2 డిగ్రీలు, నల్గొండ 37 డిగ్రీలు, నిజామాబాద్ 39 డిగ్రీలు, రామగుండం 38.6 డిగ్రీలు, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీలోనూ గత కొన్ని రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలైన కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు , నెల్లూరు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రజలను అప్రమత్తం చేసింది

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

చలపతి చనిపోవడం తెలిసిందే.ఈ ఎన్‌కౌంటర్‌లో కోబ్రా కమాండోలు, ఛత్తీసగఢ్ పోలీసులు మావోయిస్టుల కంపెనీ7 యూనిట్‌ను టార్గెట్ చేశాయి. ఈ ఆపరేషన్‌లో దాదాపు 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలంగాణ నిఘా వర్గాల సమాచారం. మృతుల్లో బసవరాజ్, మధు, మావోయిస్టు ప్రచురణ జంగ్‌తో సంబంధం ఉన్ననవీన్ ఉన్నట్లు తెలుస్తోంది.అబుడ్ మడ్ నక్సల్ ఫ్రంట్ లో ప్రధాన ఆపరేషన్ కొనసాగుతోంది. DRG సైనికులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టగా వారి నుంచి తప్పించుకునేందేకు ఒక్కసారిగా మావోయిస్టులు వారిపై జరిపారు. స్పందించిన జవాన్లు సైతం పెద్ద ఎత్తున కాల్పులు జరిపి వారి ప్రయత్నాన్ని తిప్పికొట్టారు. వారం రోజులు శ్రమించిన అనంతరం బలగాలు కర్రెగుట్ట ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాయి. జాతీయ పతకాన్ని ఎగురవేసి, ఆ ప్రాంతానికి స్వేచ్ఛ లభించిందని ప్రకటించారు. మార్చి 2026 నాటికి దేశంలో నక్సలైట్లు, మావోయిస్టులు లేకుండా చేయాలన్నది తమ లక్ష్యమని కేంద్రం చెబుతోంది. మావోయిస్టుల ఏరివేత విషయంలో బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పలుమార్లు పేర్కొన్నారు.

ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్ మావోయిస్టు ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి విజయం. ఈరోజు, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో, మన భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి, వారిలో సీపీఐమావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు. ఈ ప్రధాన పురోగతికి మన ధైర్యవంతులైన భద్రతా దళాలు, ఏజెన్సీలను నేను అభినందిస్తున్నాను.ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత, 54 మంది నక్సలైట్లను అరెస్టు అయ్యారు. 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని పంచుకోవడానికి కూడా సంతోషంగా ఉందన్నారు. మార్చి 31, 2026 లోపు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 28 మావోయిస్టులు మృతి చెందారు. అయితే చనిపోయిన వారిలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (67) కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. మాధ్ ప్రాంతంలో బసవరాజు ఉన్నారన్న సమాచారంతోనే భద్రతా బలగాలు చుట్టిముట్టగా దాన్ని గమనించిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రాతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో సుమారు 28 మంది మావోయిస్టులు హతం అయ్యారు.

## రేవంత్ ఆలోచనలు

ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

## పాలనా చేతగాక.. విమర్శలు

అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం కమిషన్‌తో కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించారని కేటీఆర్ అన్నారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు నల్గొండకు వెళ్లిన కేటీఆర్.. అక్కడ మీడియాతో మాట్లాడారు.ఈ ప్రభుత్వంలో 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఏ పని జరగదని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలపడిందని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చూపించే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు వచ్చాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కమీషన్ల కోసం కక్కుర్తి పడటంతో వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని కేటీఆర్ ఆరోపించారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు ఆ నిర్మాణ సంస్థ మీద చర్యలు తీసుకోలేదని.. కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. వట్టెం పంప్ హౌస్ మునగడం, పెద్దవాగు ప్రాజెక్టు రెండుసార్లు కొట్టుకుపోవడం మీద కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపలేదని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 3 నెలలు గడుస్తుంటే అందులో నుంచి శవాలను తీసే సోయి ఈ ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. కమిటీల పేరుతో, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల అమలును పక్కనపెడదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని కేటీఆర్ హెచ్చరించారు. నెలకు 2,500 రూపాయలు ఎప్పుడు ఇస్తావని అడుగుతున్న కోటి 68లక్షల మంది ఆడబిడ్డల తరపున, తులం బంగారం ఏది అని అడుగుతున్న ఆడపిల్లల తల్లిదండ్రుల తరపున, నెలకు 4000 రూపాయల పెన్షన్ ఎప్పుడిస్తావని అడుగుతున్న పెద్దమనుషుల తరపున ప్రభుత్వంతో బీఆర్ఎస్ కొట్లాడుతుందని తెలిపారు. హామీలు అమలుచేయకుండా డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే చిల్లరమల్లర ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

## నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి

అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి.మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలున్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

**భారత ఆర్థిక వ్యవస్థ ఓరెంజ్‌లో దూసుకుపోతోంది అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది.**



ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతి పెద్ద దేశంగా అవతరించింది.భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 201415లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 202425లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 201415లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో $5.4 బిలియన్ల నుండి 202425 నాటికి $7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతిదారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది.

**S&P గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.**

దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు.సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014, 15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే.అయితే 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని S&P గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.

S&P గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇకామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇకామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా



- యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీదే
- విశాఖ వేదికగా జూన్ 21న ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**జయభేరి, అమరావతి, మే 21 :**

ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర 2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే... యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది.**

భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. ప్రపంచంలో అన్ని దేశాల్లో, మన దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుపుకునే కార్యక్రమం. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం. ప్రధాని మోదీ దీక్షతో, పట్టుదలతో ఈ కార్యక్రమం చేస్తున్నారు కాబట్టి మనవంతుగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

**ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం**

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర 2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో , ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం**

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మన రాష్ట్రంలో రూ. 5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాలు 21 ఉన్నాయి. అమరావతి బుద్ధ స్థూపం, లేపాక్షి శిల్పారామం, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ , అఖండ గోదావరి ఇలా 100 పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో యోగా ప్రాముఖ్యతను వివరించే ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి.

**మంచి వీడియోస్ తయారుచేయాలి.**

మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. పాఠశాలలో రెండు వేల మందిని తయారుచేస్తాం.యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం. స్కూళ్లు మొదలవగానే గంట సేపు విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పిస్తాం. యోగా గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వాలంటీర్లకు జూన్ 21న ప్రధాని సభలో పాల్గొనే అవకాశం కల్పిస్తాం.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషన్లు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం అమూల్యమైంది!!

- డీసీఎం వాహనాన్ని ఢీకొన్న కారు
- హయత్ నగర్ - కుంట్లూర్ రోడ్డులో ఘటన
- ఫంక్షన్ కు వెళ్లి.. తిరిగి వస్తుండగా ప్రమాదం






**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరులో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హయత్ నగర్ సీఐ నాగరాజుగౌడ తెలిపిన వివరాలు.. కుంట్లూర్ గ్రామంలోని నారాయణ కాలేజీ (బాసర క్యాంపస్) సమీపంలో..పసుమాముల గ్రామం వైపు నుంచి కుంట్లూరు వైపు స్కోడా కారు వస్తున్నది.. అదే సమయంలో కుంట్లూరు నుంచి పసుమాముల వైపు డీసీఎం వ్యాన్ వస్తుండగా మూల మలుపు వద్ద అతివేగంతో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కుంట్లూర్ గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు చంద్రసేనారెడ్డి(24), చుంచు జంగారెడ్డి కుమారుడు త్రినాథ్ రెడ్డి(24), చుంచు శ్రీనివాస్రెడ్డి కుమారుడు వర్షిత్ రెడ్డి(23) అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఇరుక్కున్నవారి

**వాహనాలతో రోడ్డెక్కేటప్పుడు కుటుంబం మనకోసం ఎదురుచూస్తుంటుందని మరచిపోవద్దు. డ్రైవింగ్ విషయంలో అతివేగం.. ఆజాగ్రత్త, నిర్లక్ష్యం ఏ మాత్రం పనికి రాదు. రెప్పపాటులో జరిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు మనోవేదనను అనుభవిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అంటే ప్రాణాలు పోవడం కాదు. కొన్ని కుటుంబాలు రోడ్డున పడటం. ఇవాళ ఉదయం హైదరాబాద్ శివారు హయత్ నగర్ లో జరిగిన ఈ యాక్సిడెంట్ లో ముగ్గురు దుర్మరణం చెందారు.**

మృతదేహాలను స్థానికులు గడ్డపారల సహాయంతో బయటకు తీశారు. అలిమేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు పవన్ కల్యాణ్ రెడ్డి తీవ్రంగా గాయపడగా.. స్థానికంగా ఉన్న ప్రైవేటు దవాఖానకు తరలించారు.

కుంట్లూరు గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు మంగళవారం రాత్రి పెద్ద అంబర్ పేటలో ఓ ఫంక్షన్ కు వెళ్లారు. రాత్రి నాంపల్లిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో బస చేశారు. స్వగ్రామం కుంట్లూరు వస్తుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. 2 నిమిషాలైతే ఎవరి ఇండ్లకు వారు చేరేవారని, అంతలోనే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని స్థానికుల వాపోయారు.



## కొండగట్టు లో ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు

- భారీగా తరలివస్తున్న హనుమాన్ దీక్ష స్వాములు
- కాషాయవర్ణ శోభితంగా మారిన కొండగట్టు
- దారులన్నీ కొండగట్టు వైపే అన్నట్టుగా సాగుతున్న భక్తులు
- రామనామ స్మరణతో మారుమ్రోగుతున్న అంజన్న సన్నిధి
- రేపటి వరకు రెండు నుంచి మూడు లక్షల మంది భక్తులు కొండగట్టును సందర్శించే అవకాశం

భక్తులు ఇబ్బంది పడకుండా విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు కోరిన కోరికలు తీర్చే కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో హనుమాన్ జయంతోత్సవాలు కన్నుల పండువలా జరుగుతున్నాయి. హనుమాన్ దీక్ష స్వాములు భారీగా తరలి రావడంతో కొండగట్టు కాషాయవర్ణ శోభితంగా మారింది. మాల విరమణ చేసే దీక్ష స్వాముల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు.

కొండగట్టులో మూడు రోజుల పాటు జరిగే హనుమాన్ జయంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు భక్తులు పోటెత్తారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి హనుమాన్ భక్తులు భారీగా తరలివస్తున్నారు. హనుమాన్ దీక్ష స్వాములతో కొండగట్టు కాషాయవర్ణ శోభితంగా మారి రామనామ స్మరణతో మారుమ్రోగుతుంది. 11, 21, 41 రోజుల దీక్ష తీసుకున్న స్వాములు ఇరుముడి కట్టుకుని కొండగట్టు అంజన్న సన్నిధి చేరుకొని మాల విరమణ చేస్తున్నారు. మాల విరమణ చేసే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిరంతరాయంగా మాల విరమణ ప్రక్రియ కొనసాగుతుంది. హనుమాన్ జయంతి రేపు ఉండడంతో నిన్నటి నుంచి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. రేపు సాయంత్రం వరకు రెండు నుంచి మూడు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేసి ఆ దిశగా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే కొండగట్టు ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అకాల వర్షంతో భారీగా తరలివస్తున్న భక్తులు కాస్త ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొండగట్టులో రెండుసార్లు హనుమాన్ జయంతి వేడుకలు జరగడం ప్రత్యేకతను సంతరించుకుంది. చైత్రమాసం పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి జరిగితే ఇప్పుడు వైశాఖ మాసం బహుల దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. చిన్న హనుమాన్ జయంతి రోజున హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములు సరిగ్గా 41 రోజులకు వచ్చే పెద్ద హనుమాన్ జయంతి రోజున మాల విరమణ చేస్తారు. ప్రస్తుతం మాల విరమణ చేసే హనుమాన్ దీక్ష స్వాములతో కొండగట్టు భక్త జనసంద్రంగా మారింది.



## జోరుగా అక్రమ నిర్మాణాలు..!

### హైకోర్టు చెప్పిన తగ్గేదేలే అంటున్న ఏసీపీ సత్యభామ

- కుంటి సాకులు చెప్పడంలో నెంబర్ వన్ సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్
- టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు చూస్తే దిమ్మ తిరిగి పోవాల్సిందే..!?
- చర్యలు తీసుకుంటారా.. లేదా? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాసంఘాలు..

**జయభేరి, సరూర్ నగర్ :**

ఎవరెన్ని చెప్పిన సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు చెప్పిన వినేదే లేదంటూ శపథం పెట్టుకున్నారంట సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సత్యభామ. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకునే సమయం తనకు లేదని అక్రమార్కులు ఏం చేసినా తమకు అనవసరమని అక్రమార్కులకి తాను వంత పాడుతానని బహిరంగంగానే తన నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు సదరు ఏసిపి. నీతి నిజాయితీ గురించి భారీ భారీ డైలాగులు చెబుతూ ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి లేని వ్యవహారం ప్రస్తుతం సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో నిత్య కృత్యమైపోయింది. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రజలకు మేలు చేయరు తమ స్వార్థమే చూసుకుంటారట.... ప్రజలకు మేలు చేకూర్చాలి గాని వారే రాబందుల్లా మారీ పీక్కు తినే విధంగా తయారవడం ప్రజల దౌర్భాగ్యం. సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ విభాగం అగ్రభాగాన నిలుస్తుంది. సామాన్యులపై దండయాత్ర చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు బడాబాబుల కాసులకు కక్కుర్తి పడుతూ అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహాయం అందిస్తూ తమ జేబులు నింపుకొంటూ ప్రజలను అథపాతాళానికి తొక్కుతూ తాము మాత్రం కోట్లాది రూపాయల అక్రమ సొమ్ముతో వైభవంలో తేలి ఆడుతున్నారు. దీనికి సరైన ఉదాహరణ వాసవి కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం. ఇక ఈ అక్రమ నిర్మాణదారుడికి ఎలాంటి జంకు, భయం, గౌరవం బిడియం లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు. అంటే అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్చగా అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు..

ఈ నిర్మాణంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎన్నిసార్లు వార్తాపత్రికల్లో సాక్షాలతో సహా వార్తలు రాసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో. అందరికీ రూల్స్ చెప్పడంలో ముందుండే ఏసీపి సత్యభామ అక్రమాలపై చర్యలు తీసుకోమంటే మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ అసలు అటు వైపే కన్నెత్తి చూడకపోవడం దురదృష్టకరం. ఇట్టి నిర్మాణంపై అవిభాజ్యమైన ప్రేమను చూపిస్తూ అక్రమార్కులకు రాజమార్గాన్ని చూపిస్తున్నారు ఇలాంటి అధికారులు. స్వయానా రాష్ట్ర హైకోర్టు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోమని ఆదేశించిన వాటిని సైతం ధిక్కరిస్తూ అక్రమార్కులకు ఆపన్న హస్తం అందిస్తూ అందిన కాడికి దండుకోవడం వీరికి పరిపాటిగా మారిందని ప్రజలు ముక్కుసూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తమ బాధ్యతను గుర్తించి కుంటి సాకులు మాని కొంతైనా ప్రజలకు మేలు చేయాలని ఆశిస్తున్నారు సామాజికవేత్తలు. తీసుకుంటున్న జీతానికి ఒక శాతమైన న్యాయం చేకూర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ అధికారి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై వెంటనే చర్యలు చేపట్టి కూల్చివేయాల్సిందిగా కాలనీవాసులు కోరుకుంటున్నారు.




వాసవి కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి అక్రమ నిర్మాణం

## పడకేసిన పరిశుద్ధ్యం..

### ఆందోళనకు దిగిన గ్రామస్థులు

**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో పారిశుద్ధం పడకేసింది దాదాపు సంవత్సరం నుంచి మోరీలలో నీరు ఎక్కడికక్కడ నిలిచి పోయి రోడ్లమీదకి వచ్చి ఇండ్లలోకి చేరడం వలన జనాలు రోగాల బారిన పడుతున్నాం అని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామం లో ప్రజలు ఎవరి ఇంటి ముందు వాళ్ళు మోరిలలో మట్టి పోసుకుని నిరసనలు తెలియజెస్తుండగా అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులకు ప్రస్తుతానికి సర్ది చెప్పారు.మండల ఎంపీడీఓ గారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండ పోయిందని అన్నారు. అధికారులు గ్రామ అధికారులు పట్టించుకోపోవడం దురదృష్టకరం అని, రాబోయే వర్షాకాలం లో ఇంకా ఎన్నో బాధలు పడవలిసి వొస్తుందో అని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ఆలా ఉండగానే గ్రామం లో చెత్త కుప్పలు ఎక్కడికక్కడ కనపడుతున్నా అధికారులు మాత్రం మున్సిపాలిటీ వాహనాలు నడవడం లేదు అని వాటిని బాగు చేయడానికి పైసలు ఎక్కడినుండి తేవాలి అని అధికారులు చెప్పడం చాల విడ్డురంగా ఉందని గ్రామస్థులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మండల ఎంపీడీవో ఆఫీస్ ముందల మురికి నీరుతో నిరసన తెలియజేస్తామని గ్రామస్తులు తెలియజేశారు.



## బిజెపి నాయకుల అక్రమ అరెస్టు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పోలీసులు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు. నల్గొండలో వర్క్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఎంఐఎం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన సభను అడ్డుకుంటారనే నెపంతో స్థానిక బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు నిత్యం భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని బిజెపిని విమర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు అదే రాజ్యాంగం ప్రకారం భారత పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టం రూపం దాల్చిన వక్స్ అమెండ్మెంట్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఎంఐఎం మరియు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న నిరసన సభకు అనుమతి ఇచ్చి బిజెపి నేతలను అరెస్టు చేయడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. అరెస్ట్ అయిన వారిలో దళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, గుండాల అంజయ్య, రాము నాయక్, రెడ్డి శంకర్, అప్పం అజయ్ తదితరులు ఉన్నారు.

## వడ్త్యా రమేష్ నాయక్ కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్ )నాయకులు, వడ్త్యా రమేష్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన విద్యార్థి ఉద్యమ నాయకులు, ప్రముఖ యువ జర్నలిస్ట్ దర్శనం విష్ణు, ఎంఆర్. పీఎస్ కే.గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులు ముదిగొండ వెంకట్ లు.నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ప్రజా సేవలో నిమగ్నమై ఆపదలో ఆదుకుంటూ మానవత్వాన్ని చాటుకుంటున్న వడ్త్యా రమేష్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## గిరమోని శ్రీను నీ పరామర్శించిన వడ్త్యా రమేష్ నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం BRS పార్టి డిండి పట్టణం అధ్యక్షులు గిరమోని శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవలే హైదరాబాద్లో చికిత్స పొంది తమ నివాసం డిండి పట్టణ కేంద్రంలో విశ్రాంతి తీసుకుంటున్న BRS డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను ని BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో BRS నాయకులు పీర్ మొహమ్మద్, BRS పార్టి యువజన డిండి పట్టణ అధ్యకులు రషీద్, సురేష్ భాసిత్, రామస్వామి రామయ్య, జంగీర్ బాబా జంగీర్ కరుణాకర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య జ్ఞాపకార్థం మహిళా వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ కార్యవర్గ సభ్యులు మోటమర్రి పురుషోత్తం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తన భార్య కీ. శే. రాలు మోటమర్రి ఎస్తేరురాణి 15వ వర్ధంతి సందర్భంగా మహాలక్ష్మి మహిళా వృద్ధుల సేవా ఆశ్రమంలో మాతలకు మధ్యాహ్నం భోజనాలు, పండ్లు పంపిణి చేసినారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన మా పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలియజేసినారు. సేవాశ్రమం అధ్యక్షురాలు సంధ్యరెడ్డి మాట్లాడుతూ ఎస్తేరురాణి పరలోకములో ప్రశాంతముగా వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కేర్ టేకర్ పగిడిమర్రి జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



**జయభేరి, కోదాడ :**

భారతదేశ మాజి ప్రధాని భారతదేశ నిర్మాణానికి బాటలు వేసిన మార్గదర్శి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని అమీనాబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్క్ శ్రీనివాసరెడ్డి రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజీవ్ దేశానికి అనేక సేవలు అందించారాని చెప్పారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపి చుండూరు వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాచ్చా బాబు గారు గ్రామ పార్టీ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు బోడపూడి సత్యనారాయణ చిలకమూడి శ్రీనివాసరావు రామినేని అప్పారావు మీసాల లక్ష్మీనారాయణ మేకల శీను, రామినేని శీను కీత లక్ష్మీనారాయణ రామినేని సైదమ్మ చిత్తలూరి వీరబాబు గోపతి నరసయ్య బత్తిని రాజయ్య మీసాల రాజేష్ కొండమడుగుల నరేష్ దుడ్డేల నరేష్ ఇరుగు మధు సాదే సతీష్ రవీందర్ పున్నవేల్లి సీతయ్య బత్తుల శ్రీను ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారికి తప్పనిసరిగా ఇళ్లు ఉండాల్సిందే..

- అభివృద్ధిలో దూకుడు పెంచిన దేవరకొండ ఎమ్మెల్యే
- కష్టం విలువ తెలిసిన నాయకుడు
- ప్రజలకు అందుబాటులో ఉండే సేవకుడు బాలన్న
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జయభేరి, చింతపల్లి :**

మండలంలోని తీదేడు, నెల్వలపల్లి, ఉప్పరి పల్లి, తిర్మలాపూర్ గ్రామాలలో 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనచేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, సకాలంలో రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే తండాల్లో, గూడేల్లో, మారుమూల పల్లెల్లో ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. నెల్వల పల్లి గ్రామం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముచ్చటించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. గత పాలకులు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు.

గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నాం. మండలంలోని పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, NSUI నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్


- జిల్లాకు రెండు స్థానాలు
- మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం, ఇబ్రహీంపట్నంకు ఆరవ స్థానం
- రాష్ట్ర డిజిపి జితేందర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసు అధికారులు
- ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జయభేరి, జగిత్యాల :**

ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు.

క్యూఆర్ కోడ్, సీఎఫ్సీ ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్ (రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం), ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా ఎంపిక కావడం జరిగింది. బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. జిల్లా పోలీసు శాఖకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు తమ కృషి, నిష్ట, సమర్థతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

## థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం వాయిదా



**జయభేరి, హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1వ తేదీ నుంచి థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయమై మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే ఉదయం 11 గంటలకు తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి సుమారు 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరైనట్లు సమాచారం. అనంతరం, సాయంత్రం 4 గంటలకు తెలుగు నిర్మాతలతో ఛాంబర్ పెద్దలు చర్చలు జరిపారు. ఈ రెండు సమావేశాల్లోనూ థియేటర్ల మూసివేత ప్రతిపాదనపై వాడివేడిగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలలో అత్యధిక శాతం మంది సభ్యులు థియేటర్ల సమ్మెకు సుముఖత చూపలేదని, ప్రదర్శనలు కొనసాగిస్తూనే సమస్యలను పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగాయని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తు చేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు. ప్రస్తుతం పైరసీ, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఓటీటీ వేదికల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం గణనీయంగా తగ్గిపోయిందని డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మే 30 నుంచి పలు సినిమాలు వరుసగా విడుదల కానున్నాయని, ఇలాంటి కీలక సమయంలో థియేటర్లు మూసివేస్తే పరిశ్రమకు మరింత నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి, థియేటర్ల మూసివేత కార్యక్రమాన్ని పునరాలోచించుకుని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి సహకరించే విధంగా తోడ్పడాలని ఎగ్జిబిటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో జూన్ 1 నుంచి జరగాల్సిన థియేటర్ల బంద్ ప్రస్తుతానికి ఆగిపోయినట్లేనని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తదుపరి చర్చల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు పడనున్నాయి.

## తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు

- కాంగ్రెస్ ఎంపి మల్లు రవి సంచలన వ్యాఖ్యలు



**జయభేరి, హైదరాబాద్ మే 21**

కాంగ్రెస్ ఎంపి మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్, టిడిపి పార్టీలు కలిసి పోటీచేయబోతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని.. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు కమిషన్ ఇచ్చిన నోటీసులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఏమైనా చట్టానికి అతీతులా?.. తప్పు చేసినట్లు తేలితే శిక్ష అనుభవించక తప్పదని మల్లు రవి అన్నారు. కాగా, బిఆర్ఎస్, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే అవసరం తమకు లేదని కెసిఆర్ చెప్పారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు

- టౌన్ ప్లానింగ్ లో టిఎస్ బిపాస్ చట్టాలు ఇక్కడ పనిచేయవు..!?
- చర్లపల్లి ప్రధాన రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం
- లక్షల్లో వసూళ్లు.. అటువైపు చూడని అధికారుల కళ్లు..?
- టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు చూస్తే దిమ్మ తిరిగి పోవాల్సిందే..!?



**జయభేరి, కాప్రా, మార్చి 09 :**

కాప్రా సర్కిల్లో అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..? ఇక వివరాల్లోకి వెళితే కాప్రా సర్కిల్ పరిధిలో చెంగిచెర్ల, ఫేస్ 4, రైల్వే స్టేషన్ మెయిన్ రోడ్డు మీద ఎలాంటి అనుమతులు లేకుండా ఆయినా సరే అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయి. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు అనేక చట్టాలను తీసుకొస్తున్న అవి మాకు ఏమీ వర్తించవు అన్నట్టుగానే ప్రస్తుత మునిసిపల్ లోని కొంతమంది మాజీ నాయకుల అండ చూసుకొని అందిన కాడికి దండుకోవడమే పనిగా పెట్టుకుని వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఔరా అనిపిస్తోంది... ఇక అసలు వివరాల్లోకెళ్తే.. చర్లపల్లి మెయిన్ రోడ్డులో ఎలాంటి అనుమతులను లేకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు.. ఆయన చేసే అక్రమ నిర్మాణాలను చూస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు వంత పాడుతున్నట్లుగా ఉందంటూ స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక ఈ అక్రమ నిర్మాణదారుడికి ఎలాంటి జంకు, భయం, గౌరవం బిడియం లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు. అంటే అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు.. స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.




## కబ్జాలపై కుప్పలు.. తెప్పలుగా ఫిర్యాదులు

**జయభేరి, హైదరాబాద్, మే 21:**

హైడ్రా ప్రజావాణికి సామాజిక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాల స్థలాల కబ్జాపై ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రజావాణిలో కబ్జాలపై 59 ఫిర్యాదులు వచ్చాయి. ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసేయడం పరిపాటిగా మారిపోయిందని అనుకుని, గమ్మున ఉండడంలేదు హైదరాబాద్ ప్రజలు. ఒకదాని తర్వాత ఒకటిగా పరిష్కారమౌతున్న తీరును చూసి హైడ్రాను ఆశ్రయిస్తున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తే దశాబ్దాల సమస్యకు పరిష్కారం ఇట్టే దొరుకుతోందని గ్రహించి నగరవాసులు పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాపై ఫిర్యాదులు చేస్తున్నారు. హైడ్రా ప్రజావాణికి వచ్చిన 59 ఫిర్యాదుల్లో 70 శాతం సామాజిక ఫిర్యాదులే ఉన్నాయి. టోలిచౌకి హకీంపేటలో బాబా హోటల్ వద్ద రోడ్డును ఆక్రమించి షాపు పెట్టేశారంటూ నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సుభాష్‌నగర్‌లో కొంపల్లికి వెళ్లే 50 అడుగుల రహదారి 100 అడుగుల మేర 10 ఫీట్లకే పరిమితమైందని స్థానికులు ఫిర్యాదు చేశారు. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో సర్వేనంబరు 155లో ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన 3500 గజాల స్థలాన్ని కబ్జా చేస్తున్నారని భగత్‌సింగ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రజావాణికి ఫిర్యాదు చేసింది. గతంలో మున్సిపాలిటీ అధికారులు కూల్చేసినా దానిని మళ్లీ కబ్జా చేస్తున్నారని పేర్కొంది.

**స్మశానాన్ని అమ్మేశారు**

ఓయూ కాలనీలో తమ ప్లాట్ ను నలువైపుల మూసివేయడంతోపాటు రహదారి పక్కనే ఉన్న స్మశానాన్ని విక్రయించారని ఓ మహిళ ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల గ్రామంలో సర్వే నంబరు 33\10లో మొత్తం 13 ఎకరాల భూమి ఉండగా.. అందులో 6 ఎకరాల్లో మాతా అరవింద్ కాలనీ ఉంది. మిగతా 7 ఎకరాలను సొంతం చేసుకున్న వ్యక్తి తమది దేవాదాయ శాఖ పరిధిలో ఉందంటూ అధికారులకు ఫిర్యాదు చేసి రిజిస్ట్రేషన్లు అవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. నార్సింగి మండలం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ లోని డాలర్ హిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. సర్వే నంబరు .104\1, 106, 113లలో సంతోష్‌రెడ్డితో అతని మిత్ర బృందానికి మొత్తం 60 ఎకరాల భూమి ఉంది. ఇందులోని 30 ఎకరాలలో 1998లో డాలర్‌హిల్స్ పేరిట సంతోష్‌రెడ్డి లే ఔట్ వేశారు. హెచ్ఎండీఏ ప్రిలిమనరీ లే ఔట్ తో మొత్తం 80 శాతం ప్లాట్లు అమ్మేశారు. సరైన సమయంలో చెల్లింపులు, అభివృద్ధి చేయకుండా లే ఔట్ రద్దయ్యేలా ప్రయత్నించారు. సాంకేతిక కారణాలతో 2005లో ఈ లే ఔట్‌ను హెచ్ఎండీఏ రద్దు చేసింది. స్థల యజమానులు కుమ్మక్కయి ఒక అవగాహనకు వచ్చి వ్యవసాయ భూమిగా తర్వాత మార్చుకున్నారు. అప్పటికే ప్లాట్లు కొన్నవారికి తెలియదు. ఎల్ఆర్ఎస్ ద్వారా అనుమతులు తీసుకుని కొంత మంది ఇళ్లు కట్టుకున్నారు. డాలర్‌హిల్స్ లే ఔట్‌లోని 2 ఎకరాల పార్కు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను కలిపి పక్కనే ఉన్న 30 ఎకరాల భూమికి జోడించారు. మొత్తం వ్యవసాయ భూమిగా పేర్కొంటూ ఎన్‌సీసీ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు సంతోష్‌రెడ్డితో భూమిపై హక్కు ఉన్నవారు అమ్మేశారు. 2016 నుంచి ఈ వివాదం కోర్టులో ఉంది. కోర్టులో వివాదం ఉండగానే అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. అయినా అనుమతులేవీ లేకుండా ఎన్‌సీసీ అక్కడ నిర్మాణాలు చేపడుతోందని డాలర్‌హిల్స్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ నెల 14న క్షేత్రస్థాయిలో అధికారులతో పరిశీలించారు. హైడ్రా కార్యాలయానికి ఇరు పక్షాలను పిలిచి విచారించారు. సంతోష్‌రెడ్డిపై తాము నార్సింగ్ పోలీసు స్టేషన్ లో కేసు కూడా పెట్టామని ప్లాట్ల యజమానులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్‌సీసీ సంస్థ చేపట్టిన నిర్మాణాలను ఆపడమే కాకుండా.. వాటిని హైడ్రా తొలగించింది.

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

భారత మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని తన నివాసంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆనాడు చేపట్టిన కార్యాచరణ వల్లే నేడు దేశం సాంకేతిత రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించగలిగిందని ఎమ్మెల్యే అన్నారు.

ఆధునిక భారత రూపశిల్పిగా చేసిన సేవలు మరువలేనివని, అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని తెలిపారు.

రాజీవ్ గాంధీ లౌకికవాదం, ఆధునికీకరణ ఆలోచనలు ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నాయకులు నారాయణ, సురేందర్ రెడ్డి, యువ నాయకులు సుభాష్ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ,NSUI నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జా చేసిన సేజ్ స్కూల్ యాజమాన్యం.. కబ్జా చేసిన ప్రాంతం కూల్చివేత

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి సర్వే నంబర్ 26ఏ, సిపీఆర్ఐ పవర్ సంస్థ, సేజ్ స్కూల్ ప్రాంగణంలో ఆర్ఏఆర్ కాలనీకి సంబంధించిన రోడ్డు కబ్జా చేసి ఆ ప్రాంతం లో నిర్మాణాలు చేపట్టారని కాలనీ వాసులు ఇటీవల హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు బుధవారం హైడ్రా అధికారులు చేరుకుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సిఐ. సైదులు నేతృత్వంలో జేసిబీలతో రోడ్డు అక్రమాణలను పూర్తిగా నేలమట్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా కాలనీ వాసులు రోడ్డు కబ్జాపై పోరాడుతున్నారు. చివరకు హైడ్రా ఎంట్రీ తో కాలనీ వాసులకు విముక్తి లభించింది.

# గెరిల్లా వ్యూహాలతో దాడులకు సూత్రధారి సంబాల కేశవరావు

## అమిత్‌షా ట్వీట్ వెనుక అసలు ఉద్దేశం అదే!

**జయభేరి, హైదరాబాద్, మే 21:**

మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహిస్తోన్న కీలక నేతలు, చురుగ్గా పని చేసే అగ్ర నేతలు ఉన్నారన్న సమచారంతోనే కర్రె గుట్టలను పోలీసు బలగాలు అష్ట దిగ్భంధం చేశాయి. ఈ నాయకులను మట్టుబెడితే ఇక మావోయిస్టు పార్టీ దిక్కుతోచనిస్థితిలో పడిపోతుందన్నది పోలీసుల వ్యూహం. నయానో, భయానో ఇప్పటి వరకు కింది స్థాయి క్యాడర్‌ను కంట్రోల్ చేశారు పోలీసులు. అప్పడప్పుడు కీలక నేతలను పట్టుకుని కాల్చి చంపిన ఘటనలు ఉన్నాయి. ఇలా క్యాడర్‌ను, లీడర్లను టార్గెట్ చేస్తూ మావోయిస్టు పార్టీని బలహీనపర్చారు. అయితే మావోయిస్టు అగ్రనేతల కనుసన్నల్లో అప్పడప్పుడు ఆ పార్టీ పోలీసులపై గెరిల్లా దాడులు చేస్తూ ఉనికి చాటుకుంటునే ఉంది. ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు పార్టీ మొత్తాన్ని తుడిచిపెడతామని ఎన్డీఏ సర్కార్ ప్రకటించి ఆ దిశగా ముందుకు సాగుతూ వచ్చింది. ఇక ఇదే చివరి అంకం అంటూ కర్రె గుట్టలపై అగ్రనేతలంతా ఉన్నారని వారిని పట్టుకుంటే మావోయిస్టు పార్టీ అంతరించినట్లేనని లెక్కలు వేస్తోంది. దీనికి ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో చర్యలు తీసుకుంది. కర్రె గుట్టలతోపాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టు ఉనికి ఉన్న ప్రాంతాలను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో కీలక నేత అయిన సంబాల కేశవరావు ఛత్తీసగఢ్ అడవుల్లో పోలీసులు కాల్పుల్లో మరణించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షానే ట్వీట్ చేసి చెప్పారు. కేంద్ర హోంమంత్రి స్థాయి వ్యక్తి ఈ విషయాన్ని ప్రకటించారంటే నిజంగా సంచలనమే.

**ఇంతకీ ఎవరీ సంబాల కేశవరావు?**

**ఆయన హిస్టరీ ఏంటీ, మావోయిస్టు పార్టీ కీలక ఘటనల్లో ఆయన పాత్ర ఏంటో చూద్దాం.**

**ఛత్తీస్‌గఢ్ అడవుల్లో సంబాల కేశవరావు మృతి**

ఛత్తీసగఢ్ అడవుల్లో పోలీలులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొందరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈయన్నే గగన్న అని కూడా పిలుస్తారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత. 2018లో నాటి మావోయిస్టు ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల గణపతి అనారోగ్య కారణాల వల్ల నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోగా, పార్టీలో సీనియర్ అయిన సంబాల కేశవరావు ఆ బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు నిర్వరిస్తున్నారు.

**మెరుపు దాడులకు మారు పేరు సంబాల**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాల్లోనీ జీయన్నపేట గ్రామానికి చెందిన వ్యక్తి కేశవరావు. 1955లో ఆయన జన్మించారు. మావోయిస్టు పార్టీ అంతటిని నడుపుతున్న కీలక నేతగా సంబాల కేశవరావు ఉన్నారు. పోలీస్ మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న అగ్రనేత సంబాల కేశవరావు. ఇతను సైనిక వ్యూహకర్తగా పార్టీలో పేరు ఉంది. పీఎల్‌జీఏ అంటే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మిలటరీ విభాగానికి నాయకత్వం వహించి భద్రతా బలగాలపై ఎన్నో దాడులకు పాల్పడ్డారు. గెరిల్లా వ్యూహాలను అమలు చేయడంలో అత్యంత నైపుణ్యం ఉన్న నాయకుడిగా పేరు. పేలుడు పదార్థాల నిపుణిడిగా పార్టీ ఆయన్ను గుర్తించింది. సంబాల కేశవరావు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆయుధ వ్యాపారులతో మంచి సంబంధాలు కలిగిన కీలక నేత. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర,, ఒడిశా వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక గెరిల్లా దాడుల్లో సంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు చెబుతారు. ఆపరేషన్ కగార్ టార్గెట్‌లో ఉన్న అగ్రనేత సంబాల కేశవరావు నాయకత్వంలో జరిగిన మిలటరీ ఆపరేషన్లు.

**1. 2003 లో చంద్రబాబుపై దాడి**

తిరుపతి సమీపంలోని అలిపిరి ఘాట్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళే మార్గంలో 2003 అక్టోబర్ 1వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కాన్వాయ్‌పై మావోయిస్టులు అత్యంత శక్తివంతమైన క్లెమోర్ మైన్‌లు రిమోట్ ద్వారా పేల్చి దాడికి పాల్పడ్డారు. బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు భుజం, కాలుకు గాయాలయ్యాయి. కాన్వాయ్‌లోని పోలీసులు, దగ్గర్లో ఉన్న ప్రజలు గాయపడ్డారు. ఈ దాడికి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావని పోలీసులు నిర్ధారించారు. ఏకంగా సీఎంపైనే ఈ దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. ఎంతో భద్రత ఉండే వీఐపీ వాహణ శ్రేణిపై జరిపిన ఈ దాడితో భద్రతా లోపాలు బయటపడ్డాయి. ఈ దాడి తర్వాత దేశంలో వీఐపీ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. చంద్రబాబుకు జెడ్ ప్లక్ క్యాటగిరీ భద్రత ఏర్పాటు చేశఆరు.







**2. దంతేవాడ దాడి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావు**

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో మావోయిస్టులు చేసిన దాడి దేశ చరిత్రలోనే ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. 2010 ఏప్రిల్ 6వ తేదీన సీఆర్పీఎఫ్‌కు చెందిన 75 మంది పోలీసులు, ఒక స్థానిక పోలీసుతో కలిసి కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు అంబుష్ వేసి దాడి చేశారు. తుపాకులతో కాల్పులు, గ్రెనెడ్లు, ఐఈడీలను పేల్చి సీఆర్పీఎఫ్ దళాలపై మావోలు విరుచుకుపడ్డారు. దీంతో 76 మంది మృత్యువాత పడ్డారు. ఈ దాడిలో 300 మందికిపైగా మావోయిస్టులు పాల్గొన్నట్లు పోలీసులు అంచనా వేశారు. ఈ దాడుల సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు తెల్చిచెప్పారు.

**3. రాజకీయ నాయుకులే లక్ష్యంగా జరిగిన అతి పెద్ద దాడి జీరంఘాట్ దాడి**

జీరం ఘాట్ దాడి మే 25, 2013న జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జీరం ఘాట్‌లో మావోయిస్టులు జరిపిన దాడుల్లో 27 మంది మరణించారు. ఇది చాలా కీలకమైన దాడిగా చెబుతారు. రాజకీయ నాయకులు టార్గెట్‌గా జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్ద దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, దర్బలోయలో జీరం ఘాట్ వద్ద జగదల్పూర్ సుక్మా హైవేపై ఈ దాడి జరిగింది. 2013లో జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బస్తర్ ఏరియాలో పరివర్తన యాత్ర నిర్వహించింది. సుక్మా జిల్లా నక్సల్స్ అత్యంత ప్రభావితం చూపే ప్రాంతం. ఓ రకంగా చెప్పాలంటే మావోయిస్ట్ పార్టీ ప్రకటించిన రెడ్ కారిడార్ ప్రాంతంగా చెప్పవచ్చు.

పరివర్తన యాత్రలో పాల్గొన్న చత్తీస్‌ఘడ్ కాంగ్రెస్ నాయకులే లక్ష్యంగా మావోయిస్టులు అంబుష్ వ్యూహాన్ని అమలు చేశారు. ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, గ్రెనెడ్లు, ఐఈడీ, ఆటోమెటిక్ ఆయుధాలతో కాంగ్రెస్ నేతల వాహన శ్రేణిపై ఆకస్మిక దాడి జరిపారు. దాదాపు 200 మంది మావోయిస్టులు ఇందులో పాల్గొన్నారు. ఈ దాడిలో 27 మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మ ఈ దాడిలో మరణించారు. మావోలకు వ్యతిరేకంగా ప్రత్యేక దళం సల్వాజుడుంను రూపొందించి ఉద్యమం నడిపిన వ్యక్తి మహేంద్ర కర్మ. ఆయనతో పాటు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందకూమర్ పటేల్, ఆతని కుమారుడు దినేశ్ పటేల్, మాజీ కేంద్రమంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ మద్లియార్, దాదాపు 10 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దీనికి మాస్టర్ మైండ్ సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.

**4. 2019లో గడ్చిరోలి ప్రతీకార దాడికి సూత్రధారి**

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఐఈడీ బాంబు దాడిలో 15 మంది సీ 60 కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. వారితోపాటు ఒక సామాన్య పౌరుడు చనిపోయారు. ఈ దాడి 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగింది. ఎన్నికల వేళ మావోయిస్టులు తన ఉనికిని చాటుకోవడం కోసం చేసినట్లు పోలీసులు భావించారు. అంతేకాకుండా 2018లో గడ్చిరోలి లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు చనిపోయారు. దీనికి ప్రతీకారంతో ఈ దాడి చేసినట్లు మావోయిస్టులు చెప్పారు. 2019 మే 1వ తేదీన రాత్రి దాదాపూర్ గ్రామంలో రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన 30కుపైగా వాహనాలను తగులబెట్టారు. ఈ సమాచారంతో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లోని 15 మంది సీ60 కమాండోలు స్థానిక డ్రైవర్‌తో కలిసి పురాడా పోలీస్ స్టేషన్ నుంచి వాహనంలో వెళ్తుండగా లెందరీ నుల్లా అనే ప్రాంతం వద్ద ఉన్న కల్వర్ట్ కింద ఐఈడీలు పేల్చారు. దీంతో డ్రైవర్ సహా 16 మంది మరణించారు. 3040 కిలోల ఆర్డీఎక్స్ వాడినట్లు తెలిసింది. ఈ దాడిలో టిప్పగడ్, దేవ్రీ, పెర్మిలీ, అహేరీ, కేకడి, ఎటపల్లి దళాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడి వ్యూహకర్త సంబాల కేశవరావుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

**5. హిడ్మా ఉచ్చులోకి లాగి 2021లో బీజాపూర్ - సుక్మా దాడి**


ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా బీజాపూర్ సరిహద్దు ప్రాంతం జోనాగుడ గ్రామ సమీపంలో ఏప్రిల్ 3, 2021లో మావోయిస్టులు భద్రతాబలగాలపై దాడి చేశారు. ఇందులో 22 మంది పోలీసులు మరణించగా 31 మంది గాయపడ్డారు.

భద్రతా దళాల చరిత్రలో ఈ దాడి ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ అడవుల్లో సుక్మా బీజాపూర్ సరిహద్దు, జోనాగూడ గ్రామ సమీపంలోని జగర్ గుండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడి జరిగింది. 2021 ఏప్రిల్ 2వ తేదీ రాత్రి సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్, 2000 మంది కూంబింగ్‌లో పాల్గొన్నారు. పోలీసుల మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లీడర్ హిడ్మా సెర్చింగ్ ఆపరేషన్ ఇది. ఇంటలిజెన్స్ సమాచారంతో భద్రతా బలగాలు ఈ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి.

అయితే భద్రతా బలగాల ఉనికిని ముందాగానే పసిగట్టిన మావోయిస్టులు హిడ్మా సమాచారాన్నే తమ దాడికి ఉపయోగించుకుని విరుచుకుపడ్డారు. దాదాపు 400మంది మావోయిస్టులు 3 వైపుల నుంచి ఈ పోలీసు బలాగలను చుట్టుముట్టాయి. ఎల్ఎంజీ, రాకెట్ లాంచర్లు, ఐఈడీలతో వారిపై ముప్పేట దాడికి దిగారు. నాలుగు గంటలపాటు భీకరంగా పరస్పర దాడులు జరిగాయి. మూడు వైపులా మావోయిస్టులు ఉండటంతో భద్రతా బలగాలు తప్పించుకునే మార్గం లేని పరిస్థితి.

ఈ దాడిలో 22 మంది మరణించగా, 31 మందికి గాయాలయ్యాయి. అయితే ఈ దాడి అంతా పక్కా ప్లాన్‌తో హిడ్మా ఇన్‌ఫర్మేషన్‌తో ప్రణాళికా బద్ధంగా పోలీసులను ఉచ్చులోకి లాగినట్లు నివేదికలు చెబుతున్నాయి.

అయితే ఈ దాడిలో 20 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులుచెబుతున్నారు. మరణించిన మావోలను, గాయపడిన వారిని నాలుగు ట్రాక్టర్లలో మావోయిస్టులు తీసుకెళ్లినట్లు పోలీసు నివేదికలు చెబుతున్నాయి. ఈ పథకం సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.



## రన్యారావు కేసు.. కర్ణాటక హోంమంత్రికి ఈడీ షాక్

**జయభేరి, బెంగళూరు , మే 21:**

బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావు కేసు కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. తాజాగా ఈ కేసులో ఆ రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు షాకిచ్చారు. మంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న తుమకూరులోని శ్రీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో సోదాలు చేపట్టారు.రన్యారావు కేసులో మనీలాండరింగ్‌పై దర్యాప్తు చేస్తున్న ఈడీ అధికారులకు కొన్ని కీలక ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది. రాన్యా రావుకు, మెడికల్ కాలేజీకి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీంతో, అధికారులు బుధవారం ఉదయం కళాశాలలో తనిఖీలు చేపట్టారు. కాలేజీకి సంబంధించిన పలు రికార్డులు, ఆర్థిక లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలుస్తోంది. ఈడీ సోదాలు చేపట్టిన సమయంలో మంత్రి పరమేశ్వర కాలేజీలో లేరని తెలిసింది. తన అనుచరులతో వేరే ప్రాంతంలో సమావేశమైనట్లు సంబంధిత వర్గాల సమాచారం.కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న బంగారం స్మగ్లింగ్ కేసులో డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపులోకి తీసుకొని.. రూ.12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో తరుణ్ రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను కూడా అ ధికారులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ముగ్గురు బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు.క్రమంలో నిన్న రన్యారావుకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆమెతో పాటు తరుణ్ రాజ్ కొండూరుకు కూడా బెంగళూరు కోర్టు మంగళవారం డీఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది.వారిద్దరు చట్టబద్ధమైన బెయిల్‌కు అర్హులేనని, ఇద్దరు వ్యక్తుల నుంచి వ్యక్తిగత పూచికత్తు, ఒక్కొక్కరు రూ.2 లక్షల వ్యక్తిగత బాండ్‌ను సమర్పించిన తర్వాత వారిని బెయిల్‌పై విడుదల చేయాలని ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని.. దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని.. భవిష్యత్‌లో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది.

## చనిపోయిన వ్యక్తిపై భూ కబ్జా కేసు

- మహిళ పై లైంగిక వేధింపులు.. సీఐపై సస్పెన్షన్ వేటు



**జయభేరి, వరంగల్, మే 21:**

తన విధులలో నిర్లక్ష్యం వహించడంతో పాటు డిపార్ట్‌మెంటుకు చెడ్డ పేరు తీసుకువచ్చిన ఇన్‌స్పెక్టర్‌పై పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది. చనిపోయిన వ్యక్తిపై భూ కబ్జా కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు సైతం జారీ చేశారు. తొమ్మిదేళ్ల కిందట చనిపోయిన వ్యక్తిపై భూ కబ్జా కేసు నమోదు చేయడంతో ఎఫ్ఐఆర్ కాపీ వైరల్ అయింది. బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, మరో కేసులో నిందితురాలిపై పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లుగా ప్రాథమిక విచారణలో తేలడంతో ఇన్‌స్పెక్టర్ పై చర్యలు తీసుకున్నారు.ఈ ఏడాది జనవరి 21న ఓ మహిళ భూమి కబ్జా విషయంపై వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తమ భూమిని ఆక్రమించారని, అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేయగా.. ఇన్‌స్పెక్టర్ జె. వెంకట రత్నం ఫిర్యాదులో ఉన్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నెంబర్ 47/2025లో ప్రధాన నిందితుడిగా ఉన్న చంద్రశేఖర్ చనిపోయి 9 ఏళ్లు అవుతోంది. అయితే ఎప్పుడో చనిపోయిన వ్యక్తి ఇప్పుడు వచ్చి బెదిరించడం ఎలా సాధ్యమని మృతుడి బంధువులు వచ్చి ప్రశ్నిస్తే నా ఇష్టం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.చనిపోయిన మనిషి ఇప్పుడు భూమి కబ్జా చేయడం ఏంటి, పైగా ఆ భూమిలో రాళ్లు పీకి పారేసి.. చంపేస్తానని బెదిరించడం సాధ్యమా అని చంద్రశేఖర్ బంధువులు ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే మీ మీద కూడా కేసులు నమోదు చేసి లోపల వేస్తానని బెదిరించడంతో వారు తిరిగి వెళ్లిపోయారు. ఏప్రిల్ నెలలో ఈ సంచలన కేసు హాట్ టాపిక్ అయింది. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి విచారణకు ఆదేశించారు. డబ్బు కోసం నిందితులతో కుమ్మక్కై, ఏ తప్పు చేయని వారిపై అన్యాయంగా కేసు నమోదు చేశారని వరంగల్ కమిషనర్ గుర్తించారు. అందులోనూ తొమ్మిదేళ్ల కిందట చనిపోయిన వ్యక్తి వచ్చి భూమి కబ్జా చేయడం ఏంటని తలపట్టుకున్నారు. ఫిర్యాదు అందుకున్నాక అందులోని వ్యక్తుల సమాచారం ఏంటో తెలుసుకోకుండా కేసులు నమోదు చేయడం, బాధితుడి తరఫు వారు వచ్చి విషయం చెప్పినా తప్పిదాన్ని సరి చేయకపోగా.. వారిపైనే కేసులు పెడతానని బెదిరించినట్లు గుర్తించిన పోలీస్ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నంపై చర్యలు తీసుకుంది. కేసు నమోదు చేసే సమయంలో కనీసం ప్రాథమిక విచారణ కూడా చేయలేదని, నిందితుడు బతికున్నాడా లేదా కూడా గుర్తించకుండా కేసు నమోదు చేయడపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## జగిత్యాలలో 5వ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడి

**జయభేరి, కరీంనగర్, మే 21:**

జగిత్యాల జిల్లాలో ఓ దారుణ ఘటన వెలుగుకులోకి వచ్చింది. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని వార్షిక పరీక్షల అనంతరం.. సెలవుల ఇవ్వడంతో ఇంటికి వెళ్లగా.. నెలసరి వచ్చింది. ఇంత చిన్న వయస్సులోనే నెలసరి రావడంతో కంగారుపడిన తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా దారుణ నిజం బయటపడింది. గురుకుల విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు అక్కడ పనిచేసే ఓ జూనియర్ లెక్చరర్.వివరాల్లోకి వెళ్తే.. మెట్‌పల్లిలోని ఓ సోషల్ వెల్‌ఫేర్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై జూనియర్ లెక్చరర్ లైంగిక దాడి చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వార్షిక పరీక్షల అనంతరం వేసవి సెలవుల కోసం ఇంటికి వెళ్లిన బాలికకు చిన్న వయసులోనే నెలసరి రావడంతో తల్లిదండ్రుల ఆందోళన చెందారు. బిడ్డ ఆరోగ్యం విషయంలో అలసత్వం వహించదకుండా పలు ఆసుపత్రులకు తీసుకెళ్లారు తల్లిదండ్రులు. కరీంనగర్‌కు చెందిన వైద్యురాలు బాలికపై ఎవరైనా అత్యాచారయత్నం చేశారేమోనని అనుమానం వ్యక్తం చేసింది. డాక్టర్ సూచన మేరకు ప్రశ్నించగా.. గత నెలలో ఒక జూనియర్ లెక్చరర్ తనను గదిలోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక చెప్పింది. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం.. పోక్సో కేసు నమోదు చేసి జూనియర్ లెక్చరర్‌ను రిమాండ్‌కు తరలించారు.

## దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**జయభేరి, ఖమ్మం, మే 21:**

హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది.ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (P7, P8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.





# ఇక ఇంటర్నేషనలే టార్గెట్!

'పుష్ప 2'తో వైల్డ్‌ఫైర్‌లా దేశాన్ని చుట్టేసి రికార్డుల మోతమోగించారు అల్లు అర్జున్. ఇక 'జవాన్'తో పాన్ ఇండియా రేంజ్‌లో దర్శకుడిగా సత్తా చాటారు అట్లీ. వీరిద్దరి కలయికలలో సినిమా సెట్ కావడంతో ఇక బాక్సాఫీస్ రికార్డులన్నీ కనుమరుగే అంటూ అభిమానులు సంతోషంగా ఉన్నారు. అల్లు అర్జున్‌అట్లీ కాంబినేషన్‌లో పాన్ వరల్డ్ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. గత నెలలోనే ఈ సినిమా ప్రకటన వెలువడింది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మించనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు ఊపందుకున్నాయి. బుధవారం దర్శకుడు అట్లీ హైదరాబాద్ చేరుకున్నారు. అల్లు అర్జున్‌తో కలిసి ఆయన ప్రీప్రొడక్షన్ తాలూకు చర్చల్లో పాల్గొనబోతున్నారు. జూన్‌లో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది. సైన్స్‌ఫిక్షన్ చిత్రమిదని సమాచారం. అంతర్జాతీయ ప్రమాణాలతో తెలుగులో రూపొందిస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. 'పుష్ప' అంటే నేషనల్ అనుకుంటివా? ఇంటర్నేషనలూ..' అంటూ 'పుష్ప 2'లో అల్లు అర్జున్ చెప్పిన డైలాగ్ తరహాలోనే..ఈ సినిమాతో బన్నీ ఇంటర్నేషనల్ బాక్సాఫీస్‌ను టార్గెట్ చేయబోతున్నారని ఆయన అభిమానులు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

# 'ఆర్‌సీ17' సన్నాహాల్లో..



రామ్‌చరణ్ ప్రస్తుతం పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. విలేజ్ స్పోర్ట్స్ డ్రామా ఇది. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఒక్కసారిగా అంచనాల్ని పెంచింది. ఈ సినిమా పూర్తయిన తర్వాత రామ్‌చరణ్‌సుకుమార్ కాంబో సినిమా పట్టాలెక్కనుంది. ఏడాది క్రితమే ఈ సినిమా తాలూకు అధికారిక ప్రకటన వెలువడింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో అసలు ఈ సినిమా ప్రీప్రొడక్షన్ ఎంతవరకు వచ్చింది? షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది? అంటూ అభిమానుల్లో చర్చ మొదలైంది. 'ఆర్‌సీ 17' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా గురించి సుకుమార్ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెల్లడించారు. ఇటీవల తన స్వగ్రామానికి వెళ్లిన ఆయన 'ఆర్‌సీ 17' గురించి మాట్లాడారు. తన తదుపరి సినిమా రామ్‌చరణ్‌తోనే ఉంటుందని, ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసే పనిలో ఉన్నామని, ప్రీప్రొడక్షన్ వర్క్ వేగంగా జరుగుతున్నదని తెలిపారు. దీంతో అభిమానులకు ఈ సినిమాపై ఓ క్లారిటీ వచ్చినట్లైంది. 'రంగస్థలం' వంటి బ్లాస్‌బస్టర్ హిట్ తర్వాత సుకుమార్‌రామ్‌చరణ్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా పూర్వ నిర్మాణ దశలోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'రంగస్థలం' తరహాలోనే పతాక స్థాయి భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ, ఓ సంఘర్షణాత్మక కథతో దర్శకుడు సుకుమార్ ఈ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది.



# నేషనల్ క్రేజ్ రేంజ్ మామూలుగా లేదుగా..

తాజాగా రష్మిక మందన్న బ్లాక్ కలర్ డ్రెస్ లో రెడ్ కార్పెట్ పై సందడి చేసింది. డిజైనర్ అమిత్ అగర్వాల్ రూపొందించిన ఈ కార్పెట్ తో క్రియేట్ చేసిన బ్లాక్ స్టన్నింగ్ మోడ్రన్ చీరలో మరింత అందంగా మెరిసింది. అయితే ఇప్పుడు రష్మిక క్రేజీ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. అలాగే ఆ బ్లాక్ శారీ ధర సైతం నెట్టింట మారుమోగుతుంది. ఎందుకుంటే.. రష్మిక ధరించిన బ్లాక్ కలర్ శారీ ధర రూ. 92,500. మీరు విన్నది నిజమే. సింపుల్ గా కనిపించినప్పటికీ ఈ శారీ ధర తెలిసి షాకవుతున్నారు నెటిజన్స్. బ్లాక్ శారీ ఫోటోస్ పంచుకుంటూ.. "కొంతకాలం తర్వాత నేను మళ్లీ రెడ్ కార్పెట్ పైకి వచ్చాను. నా హృదయంలో కురిపించిన ప్రేమ మరింత సంతోషాన్నిచ్చింది. ఈరోజు నేను ఏమి ధరించానో మీకు చూపించాలనుకుంటున్నాను. కఠినమైన, బిజీగా ఉన్న రోజులను తట్టుకుని నేను నిలబడటానికి కారణం నా కుటుంబమే. మీలో ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు " అంటూ రాసుకోచ్చింది. ప్రస్తుతం రష్మిక ఆదిత్య సర్పోత్థార్ దర్శకత్వం వహిస్తున్న థామా చిత్రంలో నటిస్తుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నారు. అలాగే కుబేర, పుష్ప 3, ది గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాల్లో నటిస్తుంది.



# గ్లిజరిన్ లేకుండానే కన్నీళ్లొచ్చేవి!

'మళ్లీరావా' 'దేవదాస్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులు దగ్గరైంది ఆకాంక్ష సింగ్. ఓవైపు వెబ్ సిరీస్‌లలో బిజీ ఆర్టిస్టుగా ఉంటూ సినిమాల్లో కూడా రాణిస్తున్నదీ భామ. ఆమె కథానాయికగా నటించిన తాజా చిత్రం 'షష్టిపూర్తి' ఈ నెల 30న విడుదలకానుంది. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి పవన్‌ప్రభ దర్శకుడు. రూపేష్ నిర్మాత. ఈ సందర్భంగా బుధవారం ఆకాంక్షసింగ్ విలేకరులతో సినిమా విశేషాలను పంచుకుంది. తల్లిదండ్రుల గొప్పతనాన్ని, వారి త్యాగాన్ని తెలియజెప్పే ఈ చిత్రాన్ని కుటుంబ సమేతంగా చూడాలని కోరింది. తన పాత్ర గురించి చెబుతూ 'ఈ సినిమాలో నేను గ్రామీణ ప్రాంతానికి చెందిన అచ్చ తెలుగమ్మాయి జానకిగా కనిపిస్తా. లంగా వోణితో తెరపై కనిపించడం గొప్ప అనుభూతినిచ్చింది. రాజమండ్రి గోదావరి పరిసర ప్రాంతాల్లో నెలరోజులు షూటింగ్ జరిగింది. గోదారి అందాలకు మైమరచిపోయా' అని చెప్పింది. రాజేంద్రప్రసాద్‌గారి దగ్గరి నుంచి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నానని, తామిద్దరం గ్లిజరిన్ అవసరం లేకుండానే ఎమోషనల్ సీన్స్‌ను రక్తి కట్టించామని, తెలియకుండానే కన్నీళ్లొచ్చేవని ఆకాంక్షసింగ్ పేర్కొంది.

# ఎయిర్‌పోర్ట్‌లో జంటగా కనిపించిన నరేష్‌పవిత్ర.. మహిళ చేసిన పనికి ఇద్దరు షాక్



ఆ మధ్య నరేష్‌పవిత్ర లోకేష్ జంట మీడియాలో ఎంత హంగామా చేశారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పవిత్రతో నరేష్ కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లిన జంటగా వెళుతున్నారు. ఎవరు ఏమి అనుకున్నా, తప్పుడు ప్రచారాలు చేసిన వారు లైట్ తీసుకున్నారు. నరేష్ మూడో భార్య పెద్ద హంగామా చేసిన కూడా నరేష్.. పవిత్రని వదిలి పెట్టలేదు. వారిద్దరు చక్కగా హ్యాపీ లైఫ్‌ని లీడ్ చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే నరేష్ తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని తెలియజేశారు. తన ఎక్స్‌లో పవిత్రతో దిగిన ఫొటోని షేర్ చేస్తూ.. ఎవరో తెలియని మహిళ మాకు గిఫ్ట్ ఇచ్చి షాక్ అయ్యేలా చేసిందని అన్నారు.

వెకేషన్‌కి వెళ్లేందుకు నరేష్, పవిత్ర హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లగా, అక్కడ వారిద్దరిని చూసిన మహిళ వారి దగ్గరకు వెళ్లి కొన్ని స్వీట్స్ ను బహుమతిగా ఇచ్చింది. ఈ విషయాన్ని నరేష్ సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ.. 'ఆమె ఎవరో తెలియదు కానీ, హైదరాబాద్ విమానాశ్రయంలో పవిత్రను, నన్ను చూసి.. ఆమెపై మీరు చూపించే శ్రద్ధ, ప్రేమ బాగుంది. ఆమెని అమ్మ అని పిలిచే విధానం నన్ను హత్తుకుంది. మీరు ఒక గొప్ప మనిషి. జీవితంలో ఆమెని పొందడం నిజంగా మీ అదృష్టం. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదిస్తాడు అని చెప్పి స్వీట్ బాక్స్ ఇచ్చి అక్కడి నుండి వెళ్లిందట. అయితే ఆ సమయంలో ఆమె ముఖంలోని నిజాయితీ నచ్చింది. ఆమెని జీవితాంతం గుర్తుంచుకుంటాం. మా లైఫ్‌లో మెమొరబుల్ మూమెంట్.. చాలా థ్యాంక్స్ అని చెప్పుకొచ్చాడు నరేష్.

పవిత్రనరేష్ కలిసి మళ్లీ పెళ్లి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఎంత హంగామా చేశారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అందులో లిప్ లాక్ సీన్ అయితే సెన్సేష్ క్రియేట్ చేసింది. ఇక పవిత్ర ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. నరేష్ మాత్రం వరుసగా సినిమాల్లో నటిస్తున్నాడు. సహాయ నటుడిగా పలు చిత్రాలతో బిజీగా ఉంటున్నాడు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పవిత్ర తన మొదటి క్రష్ అక్కినేని నాగార్జున అని చెప్పి షాక్ ఇచ్చింది . తనకు ఆరో తరగతి నుంచే నాగ్ అంటే ఇష్టమని తెలిపింది. తన జీవితంలో అలాంటి వ్యక్తి వుంటే బాగుంటుందని అనిపించేదని వెల్లడించింది. నాగార్జున తర్వాత ప్రకాష్ రాజ్‌ని చూశాక కూడా అలానే అనిపించిందని పవిత్ర చెప్పుకొచ్చింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com